ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని ఆందోళన

సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూపార్కు వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను చెల్లించకుండా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. పెండింగ్ బకాయిలు చెల్లించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని మోకాళ్లపై నిరసన

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఎదుట జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఎనిమిదేళ్ల నుంచి ఆసుపత్రిలో సిటీ స్కాన్ ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు అనేక వినతిపత్రాలు ఇచ్చినా కూడా ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. కలెక్టర్ ఎదుట మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న తీరును రాజు తన సెల్ ఫోన్‌లో చిత్రీకరిస్తుండగా ఆ ఫోన్‌ను పోలీసులు బలవంతంగా లాక్కున్నారు.

ఇందిరమ్మ కమిటీల్లో ప్రాధాన్యమివ్వాలి

బచ్చన్నపేట, అక్టోబర్ 21 : ఇందిరమ్మ కమిటీల్లో ప్రతిపక్షాలకు స్థానం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ సూచించారు. సోమవారం మండలంలోని లింగంపల్లిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కరుణాకర్‌కు వినతిపత్రం అందించారు. వెంకటేశ్ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల్లో అన్ని రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాములు, సిద్దయ్య, పోశయ్య, నర్సింహులు, లక్ష్మి, ఎల్లయ్య పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా కార్యదర్శిగా రాజు

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీరమల్ల రాజు నియమితులయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ఆ సంఘం సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య, జిల్లా అధ్యక్షుడు సారంగపాణి హాజరయ్యారు. పాలకుర్తి మండలం వల్మిడికి చెందిన రాజును జిల్లా కార్యదర్శిగా నియమించారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో భారీ వర్షం


చాగల్లు శివారులో నేలవాలిన వరి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 21 : మండలంలో సోమవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు ఎడతెరిపి లేకుండా జల్లు లు పడ్డాయి. దీంతో కోతకు వచ్చిన వరి దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. పత్తి చేన్లు సైతం ఎర్రబారుతాయని, పత్తికి గిట్టుబాటు ధర రాకుండా పోతుందని పలువురు తెలిపారు.

PUBLIC NOTICE

This is to inform the entire public that my clients 1. Gone Bachhaiah S/o Gouraiah, 2. Adepu Uday Kiran S/o Kumaraswamy 3. Bandari Ashok S/o Rajamogili 4. Bandari Umadevi W/o Ashok 5. Manthu Ramadevi W/o Raghunath has entered into Agreement of Sale for the purchase of schedule property, (Ac. 0-10 gts., each of the purchasers) from Bajjuri Manasa Veena W/o Manikanth, who is the owner & possessor of the said property vide Regd. Sale Deed No.640/2024 dated 11-7-2024, Any person having right, objection or claim of any sort, in the said property are required to inform the same to the address given below within (7) days failing which it will be considered that No person has any right or claim in the said property and my client will proceed with the sale process.

SCHEDULE OF THE PROPERTY

Agriculture land land in Sy. No.1423/E/1 admeasuring Ac. 1-10 gts. of Zaffagadh Village & Mandal, Janagaon District, vide Pass Book No.T23130092109, boundaries as follows: EAST : Land of Bhukya Venkatram, WEST : Land of Lakavath Naresh, NORTH : Land of Badavath Bhuli, SOUTH : Land of Lakavath Lalu.

Sd/- **A. JAYASREE,** ADVOCATE, Ph. 9908652015

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

పాలకుర్తి, అక్టోబర్ 21: స్థానిక పోలీస్‌స్టేషన్‌లో పెట్రోల్ పోసుకున్న ఆత్మహత్య చేసుకున్న లకావత్ శ్రీను కుటుంబ సభ్యులకు ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పారుపాటి శ్రీనివాస్‌రెడ్డి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు. సోమవారం రాత్రి తండాలో శ్రీను కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ లకావత్ శ్రీను మరణం బాధాకరమన్నారు. శ్రీను కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఆయన వెంట మొగుళ్ల కుమార్, లకావత్ సురేశ్, కాలురాం తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను

jobs Apply Now!

★అశోక్ మోటార్స్ కంపెనీ తరపున ప్రతీ మండలంలో పనిచేయుటకు డీలర్స్ & డిస్ట్రిబ్యూటర్స్ & BDM లు కావలెను. వెంటనే సంప్రదించగలరు. సెల్:9490320345

NTW-000

CHANGE OF NAME

★I, **AKULA SRI VANI** (New Name), previously called **MANASA AKULA** (Old Name), and R/o H.No. 8-7-62, Govindarajulagutta, Girmajipet, Warangal Mandal, Warangal Dist., TG., India, and solemnly declare.

NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

పాలకుర్తి, అక్టోబర్ 21: ఉరేసుకుని గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని మైలారం తండా శివారులో సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై ఎం లింగారెడ్డి కథనం ప్రకారం.. బ్లాక్ పాయింట్, మెరున్ షర్ట్ ధరించిన గుర్తు తెలియని వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. మృతుడు ఏవరో తెలియదని ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖానలో భద్ర పరిచినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పాలకుర్తి, అక్టోబర్ 21: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నారబోయిన గూడెం శివారులో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై ఎం లింగారెడ్డి కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా గీసుగొండ మండలం నందనాయక్ తండాకు చెందిన భూక్యా రాజు(23), బాధవత్ సతీశ్ పూల డేకరేషన్ చేస్తారు. వృత్తిలో భాగంగా ఇద్దరు బైక్‌పై నారబోయిన గూడెం శివారు నల్లిగానికుంట తండాకు తమ బంధువులకు ఇంటికి వెళ్తున్నారు. సతీశ్ బైక్ నడుపుతుండగా రాజు వెనుక కూర్చున్నాడు. నారబోయిన గూడెం శివారు మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం ఆదుపు తప్పిపడపోవడంతో రాజు ఎగిరి కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సతీశ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి తండ్రి భూక్య వీరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు భేష్

- జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా
- జిల్లా వ్యాప్తంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

జనగామలో క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఏసీపీ పార్థసారథి

రఘునాథపల్లి/నర్మెట/లింగాలఘనపురం/కొడకండ్ల, అక్టోబర్ 21: శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రఘునాథపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అమరవీరుల స్తూపానికి ఆయన పూలమాలలు వేసి నివాళుర్పించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో రేయింబవళ్లు, ఎండా, వానల్లోనూ పోలీసులు తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తుండడం అభినందనీయమని అన్నారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు సేవలందించారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, తహసీల్దార్ మోహ్సిన్, ఏసీపీలు పార్థసారథి, నర్సయ్య, భీమ్‌శర్మ. సీఐలు ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర్ రెడ్డి. మహేందర్‌రెడ్డి. ఎస్సై నరేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. నర్మెట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద ఎస్సై నైనాల నగేశ్, కానిస్టేబుళ్లు, ప్రజలు నివాళులర్పించారు. అమరులైన పోలీసుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై వెంకట్‌రెడ్డి, కానిస్టేబుళ్లు, ప్రవీణ్, ధనుంజయ్, రాజు, రమేశ్, ఆలీ పాల్గొన్నారు. లింగాలఘనపురంలో ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలను కొనియాడారు. చట్టాన్ని గౌరవించే వారిని తాము గౌరవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాజ్‌కుమార్, కృష్ణ, నవీన్‌కుమార్, బాబు, శంకర్, నాయకులు ఏదునూరి వీరన్న, చెన్నూరి మల్లేశం, నీలం ఆగమయ్య, పడిదె రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. కొడకండ్లలో ఎస్సై రాజు నేతృత్వంలో పోలీస్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఎఎస్సై రమేశ్, కానిస్టేబుల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జనగామలో కొవ్వొత్తులతో ర్యాలీ

జనగామ చౌరస్తా : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో ఘనంగా జరిగాయి. స్థానిక నెహ్రూ పార్కు ఏరియా నుంచి బస్టాండ్ ఎదురుగా ఉన్న పోలీసు అమరుల స్తూపం వరకు ఏసీపీ పార్థసారథి నేతృత్వంలో సబ్ డివిజన్ పోలీసులు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ పార్థసారథి మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం తమ విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసు అమరవీరులు చిరకాలం జనం గుండెల్లో గుర్తుండిపోతారని తెలిపారు. అమరుల ఆశయ సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వారి కుటుంబాలకు అన్ని విధాలుగా పోలీసు శాఖ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ దామోదర్‌రెడ్డి, పలువురు ఎస్సైలు, ఏఎస్సైలు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి సర్కారు ప్రత్యేక పథకాలు

ఎమ్మెల్యేకడియంశ్రీహరి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బనుక శివరాజ్ యాదవ్, వైస్ చైర్మన్‌గా కొల్లూరు నర్సింహులుతో పాటు మరో 16 మంది సభ్యులతో జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మార్కెట్ యార్డులో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడారు. ఒకప్పుడు తీవ్ర కరువు ప్రాంతంగా పేరొందిన జనగామ నేడు ధాన్యం ఉత్పత్తిలో నంబర్ వన్‌గా ఉందని కొనియాడారు. రైతుల సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నూతన పాలకవర్గం చూడాలని ఆయన కోరారు. తొలి ప్రాధాన్యతగా రైతులకు రూ.5కే మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. రైతుల కోసం విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేసి అవసరమైన వసతులు కల్పించాలని శ్రీహరి సూచించారు. వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన చేపట్టిందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తూ వారి జీవితంలో వెలుగులు నింపుతున్నదని తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసే పార్టీ కార్యకర్తలకే మార్కెట్ పాలక వర్గం పదవి బాధ్యతలను అప్పగించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, ఏబీవీ ప్రభుత్వ డీగ్రీ కళాశాల, జూనియర్ కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయులతో ఆయన సమావేశం నిర్వహించారు. నర్సిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో 2018 నవంబర్ నుంచి 2024 నవంబర్ మధ్య ఆరేళ్ల కాలంలో కనీసం మూడేళ్లుపైబడి సెకండరీ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డి ఉపాధ్యాయుల సంక్షేమం, విద్యారంగం వికాసం కోసం పనిచేశారని గుర్తు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రావు, సుధీర్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ నర్సయ్య, శ్రీనివాసరావు, చంద్రమౌళి, వీరాంజని, వెంకటేశ్వర్లు, కుమారస్వామి పాల్గొన్నారు.

స్పాజ్ ఉపాధ్యాయుల బదిలీలపై విచారణ జరపాలి

జనగామ చౌరస్తా/దేవరుప్పుల, అక్టోబర్ 21 : జిల్లాలో జరిగిన సాధారణ బదిలీల్లో స్పాజ్ పాయింట్ల దుర్వినియోగానికి పాల్పడిన సుమారు 20 మంది ఉపాధ్యాయులపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సలాది సత్తయ్య, చాడ రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జనగామ, దేవరుప్పులలో వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. స్పాజ్ పాయింట్ల దుర్వినియోగానికి పాల్పడ్డారనే కారణంతో ఇటీవల జిల్లాలోని ఓ పీజీ హెచ్ఎంను సస్పెండ్ చేసిన ఆర్జేడీ, మిగతా ఉపాధ్యాయుల విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏమిటని ప్రశ్నించారు. దుర్వినియోగానికి పాల్పడిన మిగతా ఉపాధ్యాయులందరిపై డీఈవో రాము షోకాజు నోటీసులతో సరిపెట్టకుండా వెంటనే సమగ్ర విచారణ జరిపించి సస్పెండ్ చేయించాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో 'ప్రజా వాణి' కార్యక్రమం నిర్వహించారు. దీనికి అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్ హాజరుకాగా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా 40 మంది నుంచి పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. బచ్చన్నపేట మండలం నారాయణపురం-నక్కవానిగూడెం గ్రామాల మధ్య ఉన్న దేవాదుల ప్రాజెక్ట్ (తపాస్‌పల్లి రిజర్వాయర్ ఫస్ట్ ఫేజ్) కాల్వమూడేళ్ల క్రితం వాగు దగ్గర తెగిపోవడంతో సాగునీరు వృథా అవుతున్నదని రైతులు తెలిపారు. నారాయణపురం వాగు లో నీరు నిల్వ ఉండేలా మరమ్మతు చర్యలు చేపట్టాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాసపేట రవీందర్‌రెడ్డి పలువురు రైతులతో కలిసి కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. జనగామ పట్టణానికి చెందిన దివ్యాంగుడు రామకృష్ణ తనకు ట్రైసైకిల్ మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కుల గణన చేయడంతో పాటు బీసీ కులాల ఎదుగుదల కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్‌లో ఏ, బీ, సీ, డీ ఉప వర్గీకరణ చేసి, ఆ తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి జిల్లా అధ్యక్షుడు జిల్లెల గణేశ్ ఆధ్వర్యంలో పలువురు బీసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారులు సమర్పించిన ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

అయోడిన్ లోపంతో అనేక అనర్థాలు

జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్

ర్యాలీని ప్రారంభిస్తున్నడాక్టర్ రవీందర్‌గౌడ్

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 21 : అయోడైజ్డ్ ఉప్పును వాడకపోవడం, మోతాదుకు మించి వినియోగించడం వల్ల అనేక అనర్థాలు ఏర్పడుతాయని జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవీందర్ గౌడ్ అన్నారు. ప్రపంచ అయోడైజ్డ్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి నుంచి గాంధీ విగ్రహం వరకు వైద్యులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ అయోడైజ్డ్ లోపంతో ఏటా లక్షకుపైగా కేసులు నమోదవుతున్నాయన్నారు. ఒక వ్యక్తి ప్రతి రోజూ 150 మైక్రో గ్రాముల ఉప్పును మాత్రమే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సుధీర్, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్య, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ అజయ్‌కుమార్, డాక్టర్లు ప్రదీప్, రవికుమార్, సంధ్యారాణి, మురహరి, ప్రోగ్రాం ఆఫీసర్ భాస్కర్, ఎల్‌టీ సృజన, సరిత పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తలకు రికార్డుల పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్ పీహెచ్‌సీ పరిధిలోని మూడు సెంటర్లకు సంబంధించిన 15 మంది ఆశ కార్యకర్తలకు ఆరోగ్య వివరాల నమోదు పుస్తకాలను జిల్లా వైద్యాధికారి రవీందర్‌గౌడ్ పంపిణీ చేశారు. ఒక్కో ఆశవర్కర్ ప్రతి వ్యక్తి ఆరోగ్య వివరాలను రికార్డులో నమోదు చేస్తారని తెలిపారు.

ప్లెక్సీతో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి తల్లిదండ్రులు

టీసీ ఇచ్చి పంపిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : మంత్రాల నెపంతో తమ కుమారుడికి టీసీ ఇచ్చి పంపిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం సమర్పించి ప్లెక్సీతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి భద్రయ్య మాట్లాడుతూ జనగామ మండలం పెంబర్తి మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న తన కుమారుడు అక్షిత్‌కు మంత్రాలు వస్తున్నాయనే నెపంతో వారం రోజుల క్రితం పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి టీసీ ఇచ్చినట్లు తెలిపారు. మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన ప్రిన్సిపాల్ తన కుమారుడిని పాఠశాల నుంచి బహిష్కరించడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క స్పందించి న్యాయం చేయాలని కోరారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

మాదిగలను మోసం చేస్తున్న సీఎంకు గుణపాఠం చెప్పాలి

జనగామ చౌరస్తా, అక్టోబర్ 21 : మాదిగల ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి అని ఎంఎస్పీ జాతీయ నాయకుడు మంద కుమార్ మాదిగ అన్నారు. సోమవారం జనగామలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తానని మాటిచ్చిన రేవంత్‌రెడ్డి నేడు కమిటీలు, కమిషన్ల పేరిట కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండానే డీఎస్సలో ఉద్యోగాలు భర్తీ చేశారని తెలిపారు.ఈ నెల 26న వరంగల్‌లో జరిగే మా దిగల ధర్మయుద్ధ మహా సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ నేతల ప్రోద్బలంతోనే శ్రీనునాయక్‌పై పోలీసుల దాష్టీకం

- యాకాంతారావుపై వెంటనే కేసు నమోదు చేయాలి
- జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

మాట్లాడుతున్న గాంధీనాయక్, బీఆర్ఎస్ నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 21: గిరిజన యువకుడి మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకులు నోరు ఆదుపులో పెట్టుకుని మాట్లాడాలని జీసీసీ మాజీ చైర్మన్ ధరావత్ మోహన్‌గాంధీ నాయక్ హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల ప్రొద్బలంతోనే శ్రీనునాయక్‌ను ఎస్సై, సీఐ కొట్టారని ఆరోపించారు. శ్రీనునాయక్ ఆత్మహత్య ముమ్మూటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యేనన్నారు. శవ రాజకీయాలు చేయాల్సిన అవసరం బీఆర్ఎస్‌కు, మాజీ మంత్రి ఎర్రబెల్లికి లేదన్నారు. శ్రీనునాయక్ కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. డిపాజిట్లు పెట్టుకుని, పంచాయితీలతో పబ్బం గడిపే నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లిని విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఓయూ జేఏసీ నేత గుగులోత్ రాజేశ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన యువకుడు లకావత్ శ్రీను మృతికి కారణమైన కాంగ్రెస్ నాయకుడు వీరమనేని యాకాంతారావుపై పోలీసులు ఎందుకు కేసు పెట్టడం లేదని మండిపడ్డారు. ఎస్సై, సీఐ, వీరమనేని యాకాంతారావు ఫోన్ రికార్డులు, సీసీ పుటేజీలు కావాలని పోలీసు అధికారులను కోరారు. శ్రీను నాయక్ మృతికి కారణమైన వ్యక్తితో కలిసి కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టడం ఎంత వరకు సమాంజసమన్నారు. యాకాంతారావుపై కేసు నమోదు చేయకుంటే గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌ను ముట్టడిస్తామన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లిని విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, జర్పుల బాలునాయక్, ధరావత్ రాంసింగ్, జై సింగ్, కాలునాయక్, బానోత్ మహేందర్, యాకూబ్‌నాయక్, లకావత్ వెంకట్, నాగరాజు, మహేశ్, లావుడ్యా దేవేందర్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, లావుడ్యా రవి, గర్వందుల మల్లేశ్, గాదెపాక శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

నెల్లుట్లలో సాహితీ కళాపీఠం ప్రారంభం

లింగాలఘనపురం, అక్టోబర్ 21 : మండలంలోని నెల్లుట్ల శ్రీనివాస్‌నగర్ కాలనీలో ఆదివారం రాత్రి సాహితీవేత్తలతో కళాపీఠం ప్రారంభించారు. నెల్లుట్